91)బౌళి/సావేరి

ప॥ అన్నియును హరినేనేయటమటాలే యివి । పన్నిన సుజ్ఞానికి బయలై తోచును ॥

చ॥ తిరుపై యవ్వలవ్వల దిరుగుచుండేటివేళ । దిరిగినట్లనుండు దిక్కులెల్లాను ।
సిరులసంసారభ్రమ జిక్కినజీవునికిని । సరిగ నైహికము పరమై తోచు ॥

చ॥ సొగిసి యద్దమునీడ చూచినవేళ దనకు । మగుడ వేఱొకరూపు మతి దోచును ।
తగిలి యిట్లానేపో తనుదా నెఱుగకున్న । నిగిడినపుట్టువులు నిజమై తోచు ॥

చ॥ కదిసినసకలాంధకార మంతటా గప్పి । వుదయమైతే నన్నీ నొాదిగినట్టు ।
హృదయపుశ్రీవేంకటేశుడు వెల్లవిరైతే । మదిలో నజ్ఞానము మాయమై తోచు ॥